క్లుప్తంగా

నేటి రౌండ్‌టేబుల్ సమావేశం వాయిదా

విద్యారణ్యపురి: తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ హనుమకొండ, వరంగల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న హనుమకొండలో నిర్వహించబోయే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆ కమిటీ బాధ్యులు కె. శ్రీనివాస్, ఎం.రఘుపతి, ఎ.గోవిందరావు, వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో వాయిదా వేశామని మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి అభినందనలు



ఖిలా వరంగల్ : వరంగల్ ఏకశిలనగర్‌కు చెందిన డాక్టర్ మైదం రాజు, రుపారాణి దంపతుల కుమారుడు వినీత్‌రాయ్ ఎంబీబీఎస్ సీటు సంపాదించాడు. ఈమేరకు ఆదివారం వినీత్‌రాయ్‌ని నర్సంపేట కోర్టుకు చెందిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవికిరణ్ శాలువా కప్పి ఘనంగా అభినందించారు.

ఆలయంలో చండీహోమం



కాశిబుగ్గ : నర్సంపేట్‌రోడ్ శ్రీకనక దుర్గామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం చండీ హోమాన్ని యాగ్నికులు శ్రీధరచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సాయంత్రం జమ్మి చెట్టు దగ్గర పూజ వెంకటేశ్వరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సురేష్‌కుమార్, సరోజన, వెంకటేశ్వర రావు, వేణు, ప్రభాకర్, శారద భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

'సిరికొండ'ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే దాస్యం

హన్మకొండ : రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన సిరికొండ మధుసూదనాచారిని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. ఆదివారం శాసన మండలిలో బాధ్యతలు స్వీకరించిన సరికొండను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు.

నిరుపేదలకు కోళ్లు, కూరగాయల పంపిణీ

న్యూశాయంపేట : దసరా పండుగ సందర్భంగా శనివారం వరంగల్ నగరంలోని 36వ డివిజన్‌లోని పుప్పాలగుట్ట, చింతల్ ప్రాంతాల్లో చింతల్‌కు చెందిన సామాజికవేత్త ఎల్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 220 నిరుపేద కుటుంబాలకు కూరగాయలు, కోళ్లు, మసాల ప్యాకెట్స్ పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సాయం చేసిన శ్రీనివాస్‌కు పేదలు కృతజ్ఞతలు తెలిపారు.

భగవాన్‌దాస్‌కు ఘన నివాళి



హన్మకొండ చౌరస్తా: కమ్యూనిస్టు నాయకుడు బీఆర్ భగవాన్‌దాస్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్‌లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదల పక్షాన భగవాన్‌దాస్ చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆది మూల గణపతికి విభూదితో అభిషేకం

కాజీపేట : కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో కొలువుదీరిన ఆదిమూలగణపతికి విభూదితో ఆదివారం అర్చకులు అభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వహకులు రాధాకృష్ణశర్మ పర్యవేక్షణ లో శ్వేతార్కుడికి, సంతనాలింగేశ్వరస్వామికి అర్చనలు అభిషేకాలు జరిపించారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ దంపతులతో పాటు పుర ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొన్నా రు. అన్నపూర్ణ భవనంలో భక్తులకు మహాన్నదానం నిర్వహించారు.

ఖిలావరంగల్ : రంగశాయిపేటలో దహనమవుతున్న రావణుడి ప్రతిమ



కాజీపేట రూరల్ : బాపూజీనగర్ ఆర్వోబీ సెంటర్ వద్ద రావణవధ తిలకించడానికి వచ్చిన ప్రజలు



మడికొండ : రామలీల మైదానంలో దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ



వైభవంగా దసరా వేడుకలు

దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వరంగల్ రంగశాయిపేటపేట మహంకాళీ దేవాలయం ప్రాంగణం, తూర్పుకోట, శివనగర్‌లోని మెట్లబావి వద్ద, తోటమైదానంలో, ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన దసరా వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. చెడుమీద మంచి ఎప్పటికి విజయం సాధిస్తుందని అన్నారు. అనంతరం రావణాసుర ప్రతిమ దహన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్థానికులతోపాటు ఇతర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో చేరుకొని రావణాసుర సంహారాన్ని తిలకించారు. పలు చోట్ల ప్రదాన పూజారులు శమీ పూజ అక్షింతలతో ఆశీ ర్వదించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, అధి కారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, కమిటీ నిర్వ హకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : వేడుకల్లో రావణవధ కార్యక్రమాన్ని రిమోట్‌తో ప్రారంభిస్తున్న మంత్రి సురేఖ



హన్మకొండ అర్బన్ : రావణవధ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



మడికొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



హసన్‌పర్తి: మాట్లాడుతున్న సీఐ రవికుమార్



విశ్వనాథకాలనీలో శమీ పూజ చేస్తున్న బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



హన్మకొండ: జమ్మి పూజ నిర్వహిస్తున్న కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకటరాజిరెడ్డి



రామన్నపేట: శంకరమఠంలో..



కాజీపేట: జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న పూజారి శ్రీనివాస్ శర్మ



న్యూశాయంపేట : రావణ ప్రతిమ వద్ద వరంగల్ చింతల్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు



హన్మకొండ: జమ్మి పూజ నిర్వహిస్తున్న కార్పొరేటర్ వసంత, మహేందర్ రెడ్డి దంపతులు

మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం ధ్వంసం



ఆకతాయిలు ధ్వంసం చేసిన జ్యోతిరావుపూలే విగ్రహం



ధ్వంసమైన స్థానంలో నూతన విగ్రహం ప్రతిష్ఠించిన వరంగల్ పోలీసులు

దేశాయిపేట: వరంగల్ దేశాయిపేట సీకేఎం కాలేజీ సమీపంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాన్ని శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. రెండేళ్ల క్రితం కూడా ఇలానే పూలే విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అప్పుడు ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు సరైన చర్యలు తీసుకోక పోవడం వల్లనే మళ్లీ ఇలాంటి ఘటన పునరావృతం అయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు నెలల క్రితం దేశాయిపేట లోనే సాయిబాబా ఆలయం సమీపంలో కాలభైరవుని విగ్రహాన్ని సైతం ధ్వంసం చేశారు. అప్పుడు ఘటనను పరిశీలించిన పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టకపోవడంతో అకతాయులు ఇలాంటి పనులకు పూనుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అకతాయిలకు అడ్డుకట్టవేసి ఈ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ డిమాండ్ చేశారు.

స్పందించిన పోలీసులు...

దేశాయిపేట మెయిన్ రోడ్ ప్రాంతంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం చేసిన విషయం పోలీస్‌ల దృష్టికి రావడంతో ఆదివారం ఉదయం ఏసీపీ నందిరాంనాయక్ ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సుకూర్ పోలీస్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికంగా ఉన్న వివిధ కుల సంఘాలకు చెందిన పెద్దలతో మాట్లాడి, వెంటనే ధ్వసం అయిన విగ్రహ స్థానంలో వరంగల్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో కొత్త విగ్రహాన్ని తెప్పించి వారి సమక్షంలో విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసిన తీరుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ దోషులను గుర్తించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

- నివాళులర్పించిన రిజిస్ట్రార్, ఇతర అచార్యులు



సురేశ్(ఫైల్)

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్అండ్ సైన్స్‌కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, యూనివర్సిటీ లా కళాశాల హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తి స్తున్న డాక్టర్ సావుల సురేశ్(53) ఆదివారం తెల్ల వారుజామున హనుమకొండలోని జవహర్‌నగర్‌కాలనీ ఫేజ్–2లోని తన స్వగృహంలో మృతి చెందాడు. కార్డియాక్ అరెస్టు లేదా గుండెపోటుతో మరణించారని భావిస్తున్నారు. శనివారం దసరా రోజు కూడా బాగానే ఉన్న సురేష్ రాత్రి ఇంట్లో నిద్రపోయాక ఆదివారం తెల్లవారేసరికి సురేష్ హఠాన్మరణం చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన మృతిపట్ల ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ జ్యోతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి, హాస్టళ్ల డైరెక్టర్ ఆచార్య ఎల్‌పీ.రాజ్‌కుమార్, కేయూ ఎస్ఎఫ్‌సీ కోర్సుల డైరెక్టర్, కామర్స్ విభాగం ప్రొఫెసర్ రాజేందర్, పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి దూరవిద్యాకేంద్రం సైన్స్‌కోర్సుల డైరెక్టర్ డాక్టర్ బి వెంకటగోపీనాథ్‌లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సురేష్ హఠాన్మరణంపై కేయూ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ (కుక్లా) అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ ఒక ప్రకటన లో తమ సంతాపం తెలిపారు. పలువురు కాంట్రాక్టు లెక్చరర్లు తమ సంతాపం తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మడికొండ: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కాజీపేట మండలం కొత్తపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లికి చెందిన నాగపూరి క్రాంతి (29) గత కొన్నేళ్లుగా తాగుడుకు బానిసై పనికి సక్రమంగా వెళ్లక ఇంట్లో డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో ఇంట్లో గొడవపడి వెళ్లిపోయి ఈ నెల 1న కడిపికొండ శివారు కేంద్రియ విద్యాలయం సమీపంలో గడ్డి మందు తాగిన అనంతరం ఇంట్లో వాళ్లకు గడ్డి మందు తాగినానని అన్న భాస్కర్‌కు చెప్పగా వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఆర్థికభారం కావడంతో తిరిగి ఎంజీఎంకు తీసుకొని వెళ్లి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. నా కుమారుడు మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి తండ్రి నాగపూరి సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కిషన్ తెలిపారు.

దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

మడికొండ: మడికొండ చౌరస్తాలో సుభాష్‌యూత్ ఆధ్వర్యంలో, వేణుగోపాలస్వామి దేవాలయంలో ఫైవ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. శనివారం విజయదశమి సందర్భంగా భక్తులు, గ్రామస్థులు దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం సాయంత్రం అమ్మవారిని ప్రత్యేక వాహనంలో మేళ తాళాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించారు. అనంతరం గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కుమార్, భాస్కర్, నరేష్, సాంబరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘననివాళి



హన్మకొండ: ప్రొఫెసర్ సాయిబాబా ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న ఆయా సంఘాల నాయకులు



ఖిలావరంగల్ : సాయిబాబాకు నివాళులర్పిస్తున్న అసంఘటిత కార్మికులు

వరంగల్ : మానవ హక్కుల ఉద్యమ నేత మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అనారోగ్యంతో శనివారం హై దరాబాద్ నిమ్స్‌లో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఆయన లేని లోటు ఉద్యమానికి తీరనిలోటు అని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిబాబా 80 శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగత శరీరానికి కానీ మనసుకు కాదని భావించి ఉన్నత చదువులు చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఇంగ్లీష్ చాలా ఏళ్లపాటు బోధించారని, ఒక మేధావిగా, రచయితగా, మానవ హక్కుల కార్యకర్తగా, ఉద్యమకారుడుగా అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. సాయిబాబా పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు.

హన్మకొండ/హన్మకొండ కల్చరల్ : ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ ప్రజాఫ్రంట్ కో–కన్వీనర్ బి.రమాదేవి అన్నారు. ఆదివారం హనుమకొండలోని కాళోజీ కూడలిలో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సాయిబాబా మృతికి నివాళులర్పించారు. జనగామ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదేవి మాట్లాడుతూ వరంగల్‌లో జరి గిన తెలంగాణ డిక్లరేషన్ సభలో కీలకమైన పాత్రను పోషించారని గుర్తుచేశారు. అరసం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ సాయిబాబా మరణం పట్ల ప్రపంచ వ్యాప్తంగా బుద్ధిజీవులు దుఃఖంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు, గాయకుడు తంగెళ్ల సుదర్శన్ విరసం కన్వీనర్ కోడం కు మారస్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లా ఖాద్రి, సీఎంఎస్ రాష్ట్ర నాయకురాలు అనిత, భారత్ బచావో జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి, ఆయా సంఘాల నాయకులు సదాలక్ష్మి, గౌరిశెట్టి వెంకన్న, బాలరాజు, సారంగపాణి, వెంకన్న, దేవదాసు, జ్యోతి రమణి, అబ్దుల్ అలీమ్, పాల్గొన్నారు.

కోటలో సాయిబాబాకు నివాళి

ఖిలావరంగల్ : పడమరకోట అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా టాక్స్ ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు హాజరై సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు, శ్యాం సుందర్, మైదంపాణి, ఐలయ్య, రాజన్‌బాబు, కుమారస్వామి, పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

హన్మకొండ కల్చరల్ : వరంగల్ ఎంజీఎం ఎదురుగా గల శ్రీరాజరాజేశ్వరీ దేవాలయంలో జరుగుతు న్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారికి వెండిచీరలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఝెల్లంభట్ల లక్ష్మణశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు, శమీపూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. భద్రకాళి రోడ్‌లోని అయ్యప్ప దేవాలయంలో అర్చకులు గణపతిశర్మ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



వెండిచీరలో శ్రీరాజరాజేశ్వరీ దేవి అమ్మవారు

రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన



రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని 10, 31వ డివిజన్ల పరిధిలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రూ. 1 కోటితో నిర్మించనున్న రజక విద్యాభవన్‌కు ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి అంకేశ్వరపు సురేందర్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎస్.కుమార్‌యాదవ్, ఆనంద్, సతీష్, ఎల్లయ్య, వీరస్వామి, మంద రాకేష్ , మున్సిపల్ ఏఈ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

సేవలో సాటి సీఐ గోపి



వీల్‌చైర్ ద్వారా వికలాంగురాలికి సాయమందిస్తున్న సీఐ గోపి, పోలీసులు

హన్మకొండ కల్చరల్ : ప్రజలకు రక్షణగా, సేవలో తనకు తానే సాటిగా నిలిచిన మట్టెవాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి శభాష్ అనిపించుకుంటున్నారు. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే భద్రకాళి దేవాలయంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన దేవాలయంలో భక్తులకు రక్షణతో భద్రత కల్పిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించారు. ఈ మేరకు ఆలయానికి వస్తున్న వికలాంగురాలికి వీల్‌చైర్ ద్వారా సహాయమందించారు. భక్తులు సీఐ గోపిని, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

సత్కారం

ఖిలా వరంగల్ : వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై నాయుడు పెట్రోల్ బంక్ జంక్షన్ సమీపం శ్రీసత్యసాయినగర్(సమతానగర్)లోని శ్రీ పోచమ్మ గుడి అభివృద్ధి కమిటీ ప్రతినిధి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు నాగబండి శ్రీనివాస్‌ను శనివారం ఆ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని వారు కోరారు. సత్కరించిన వారిలో రాంబాబు, రవిచంద్ర, రాజేశ్వర్ రావు, రాజు, భాస్కర్, శ్రీధర్, అనుమాస రాము తదితరులు ఉన్నారు.

యువతికి సన్మానం

దామెర: మండలంలోని పులుకుర్తికి చెందిన పెంచాల కుమారస్వామి కూతురు శిరీష ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. తనతో పాటు పాఠశాలలో చదివిన మిత్రులు ఆదివారం శిరీషను శాలువాతో సత్కరించారు.